ప్రజాశక్తి

ఆదివారం 1 అక్టోబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

వన్‌టౌన్ పోలీసుస్టేషన్లో ఉన్న విద్యార్థి సంఘ నేతలను, విద్యార్థులను పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు తదితరులు

అరెస్టుల పర్వం

ఎస్ఎఫ్ఐ నేతలు, విద్యార్థులకు సంఘీభావం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్, భవానీపురం : విద్యారంగంలో నెలకొన్న సమైస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన శనివారం చేపట్టిన 'చలో విజయవాడ'లో అరెస్టయి వివిధ స్టేషన్లలో ఉన్న వారిని సిపిఎం, సిఐటియు నేతలు పరామర్శించారు. అరెస్టయి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లో ఉన్న ఎస్ఎఫ్ఐ నేతలను, విద్యార్థులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్. శ్రీనివాస్, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు వెంకట్రావు, 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు పరామర్శించారు. విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ముందుగా ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు బీసెంట్

(మిగతా 6లో)

తగ్గిన ఖరీఫ్ సాగు

- సాధారణ సాగు విస్తీర్ణంకన్నా 60 వేల ఎకరాల్లో తగ్గుదల
- ఎన్‌టిఆర్ జిల్లాలో 3.04 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలు
- ఈ క్రాప్ నమోదులోనూ వెనుకబాటు
- సాంకేతిక సమస్యలతో అసంపూర్తిగా ప్రక్రియ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఈ ఖరీఫ్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. సాధారణ సాగు విస్తీర్ణం 3,64,641 ఎకరాలు కాగా, ఈ సీజన్‌లో 3,04,043 ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి. అంటే సాధారణ సాగు విస్తీర్ణం కన్నా 60,598 ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగు తగ్గింది. సాగు నీటి వనరులు తక్కువుగా ఉన్న ఎన్‌టిఆర్ జిల్లాలో అవసరమైన సమయాల్లో వర్షాలు కురవకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు తెలుస్తోంది. ఈప్రాంతంలో వరితోపాటు పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతాయి. ఈ పంటలకు మార్కెట్ ఒడిదుడుకులు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రాప్ నమోదైన పంటలనే ప్రభుత్వం ఏర్పాటు చేసే కేంద్రాల్లోనే ఉత్పత్తులను సేకరిస్తారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు ఆశించి నష్టపోయిన పంటలకు బీమా, పరిహారం అందాలన్నా ఈ క్రాప్ నమోదునే పరిగణలోకి తీసుకుంటారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యలో సాగయ్యే పంటల సీజన్‌ను ఖరీఫ్‌గా పరిగణలోకి తీసుకుంటారు. ఈ సీజన్‌లో పంటల సాగుతోపాటుగానే సెప్టెంబర్ 30 నాటికి ఈ క్రాప్

పూర్తి చేయాలి. జిల్లాలో ఇప్పటి వరకు సాగయిన విస్తీర్ణంలో 90 శాతం అంటే 2,72,227 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు చేశారు. మరో 31,808 ఎకరాల పంటలను నమోదు చేయాల్సి ఉంది. రైతు భరోసా కేంద్రాల్లోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు (విఎఎ), విలేజ్ హార్టీకల్చర్ అసిస్టెంట్లు (విహెచ్ఎ) కలుపుకొని జిల్లాలో 233 మంది సిబ్బంది నమోదు ప్రక్రియను చేపట్టారు. మరో మూడు నాలుగు రోజుల్లో

(మిగతా 6లో)

10, 11 తేదీల్లో దసరా సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ : దసరా పండుగ నేపథ్యంలో అక్టోబర్ 10, 11 తేదీల్లో విజయవాడలో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ నేతలు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో మహిళలు, పురుషులు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన వచ్చని పేర్కొన్నారు. నగరంలో బాలోత్సవ భవన్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవాల నిర్వహణ కమిటీ నేతలు మాట్లాడుతూ 10వ తేదీ ఉదయం 10 గంటలకు ఘంటసాల సంగీత, నత్య కళాశాలలో బతుకమ్మ, కోలాటం, జడ కోలాటం, జానపద నత్యాలు, క్లాసికల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. 11వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ఎంబి విజ్ఞాన కేంద్రం చుక్కపల్లి ఆడిటోరియంలో శాస్త్రీయ నత్యాలు (డాన్స్ అకాడమీలు) దాండియా, లఘునాటికలు, అభ్యుదయ గీతాలు తదితర కళారూపాలతో ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. దసరా నేపథ్యంలో కనకదుర్గమ్మ దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం చేసిన నవదుర్గాల అవతారాలను ప్రస్తుతం మహిళలు వివిధ రూపాలలో ఎదుర్కొంటున్న సమస్యలపై కళారూపంతో వినూత్నంగా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో కమిటీ కన్వీనర్ కె.స్వరూపరాణి, జి.జ్యోత్స్న (సేఫ్), వి.సత్యవతి (రచయిత్రి), విద్యాఖన్నా (ఛైర్మన్ జనశిక్షణా సంస్థాన్), వి.విజయ (ఎంబివికె), ఎ.సంధ్యారాణి (చిత్రకారిణి), కె.ఉషారాణి (సాహితీ సంస్థ), వి.భారతి దేవి (స్వహస్తి చారిటబుల్ ట్రస్ట్), వి.కామేశ్వరి (భారత మహిళా మండలి), వి.లేపాక్షి, కె.సరోజ (మాజీ కార్పొరేటర్) పాల్గొన్నారు.

ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళా నేతలు

'పశ్చిమ' సమస్యలను విస్మరించిన సిఎం

ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

వార్త 6లో

నేటి నుండి పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూడో విడత వారాహి యాత్ర ఆదివారం నుండి కృష్ణాజిల్లాలో సాగనుంది. అక్టోబర్ 1 నుండి 4వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆయన జిల్లాలో పర్యటిస్తారు. ఈ యాత్రంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అవనిగడ్డలోని శ్రీ యక్కటి దివాకర్ వీణాదేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో బహిరంగ సభ జరుగుతుంది. వారాహి వాహనంపై నుంచి ఆయన ప్రసంగిస్తారు. అనంతరం మచిలీపట్నం చేరుకుంటారు. 2, 3 తేదీల్లో మచిలీపట్నంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2వ తేదీన జనసేన పార్టీ జిల్లా నాయకులతో సమావేశం అవుతారు. 3వ తేదీన జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారు. 4వ తేదీన పెడన నియోజకవర్గంలో పర్యటిస్తారు.

శ్రద్ధాంజలి

మంచిమనిషి, అందరినీ ఆప్యాయతానురాగాలతో పలకరించే శ్రీ బరిగెల కొండలరావు గారి మరణం వారి కుటుంబానికి తీరనిలోటు. వారికివే మా జోహార్లర్పిస్తూ... వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

కీ॥శే॥ శ్రీ బరిగెల కొండలరావు గారు
సిపిఎం పార్టీ సానుభూతి పరులు, పామర్రు

బరిగెల భీమేశ్వరరావు, సిపిఎం పట్టణ మాజీ కార్యదర్శి
బరిగెల సత్యనారాయణ, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి
బరిగెల రాధాకృష్ణ, పామర్రు
తోట సాయిబాబు, పామర్రు
రత్నం రమేష్, టిడిపి 16వ డివిజన్ అధ్యక్షులు విజయవాడ.
నీలి వెంకట పాపారావు, హైదరాబాద్
పసుపులేటి నరసింహారావు, మోడరన్ టైలర్స్, సత్యసాయి కాంప్లెక్స్, పామర్రు
చాట్ల నాగరాజు, చాట్లవానిపురం, పామర్రు
యార్లగడ్డ శ్రీనివాసరావు, S/o పిచ్చయ్య, పామర్రు
ముళ్ళపూడి విల్సన్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు
కాటూరి నాగభూషణం, రజకవృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి
సింహాద్రి వేణుగోపాలరావు, సెల్ : 8019890456
చాట్ల మస్తాన్‌రావు, పాలిటెక్నిక్ కాలేజి, పామర్రు
కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, కౌలురైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు
పి.బి.శ్రీనివాస్, టీచర్, పామర్రు
దునుకు రఘునాథరావు, సిపిఎం మండల మాజీ కార్యదర్శి
వేము పెదబాబు, తేజ ఆర్ట్స్ - పామర్రు
తోట రామకృష్ణ, పద్మజా ఫ్యాన్సీ, సత్యసాయి కాంప్లెక్స్, పామర్రు
సిపిఎం పార్టీ చాట్లవానిపురం శాఖ
తుపాకుల నాంచారయ్య, ఆర్‌టిసి - పామర్రు
గజవల్లి వెంకటేశ్వరరావు, బేకరి, పామర్రు
వేముల శివకోటేశ్వరరావు, హోటల్, పామర్రు
ఒడుగు గంగాధర ప్రసాద్, సిపిఎం పార్టీ కన్వీనర్, పామర్రు
పసుపులేటి రవి, ఓమ్‌శక్తి హోటల్, పామర్రు

అశ్రుతాంజలి

శ్రీ బరిగెల కొండలరావు గారు
సిపిఎం పార్టీ సానుభూతి పరులు, పామర్రు

మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, ప్రేమాప్యాయతలు మాపై చూపిన మీరు లేని లోటు మాకు తీరనిది. సదా మీరు చూపిన బాటలో పయనిస్తామని తెలుపుతూ... అశ్రుతాంజలి ఘటిస్తూ...

భార్య: బరిగెల పద్మావతి
కుమారుడు- కోడలు: బరిగెల రాకేష్ - కృష్ణసత్య
కుమార్తె - అల్లుడు: మృదుల - చాట్ల మధు

ప్రజల ముంగిటకే మెరుగైన వైద్యం : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజల ముంగిటకే మెరుగైన వైద్యం అందించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీ రావు అన్నారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కె.బాల శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ముందస్తు జాగ్రత్తలతో దీర్ఘకాలిక వ్యాధుల నుండి బాధిత ప్రజలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం.. ఉచితంగా వైద్య పరీక్షలు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, మందులు అందజేస్తారన్నారు. ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మ్యాపింగ్ తో పాటు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "ఆరోగ్య ఆసరా"పై అవగాహన, అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు పంపడం లాంటి జాగ్రత్తలతో పాటు వారు పూర్తి ఆరోగ్యవంతులయ్యేంతవరకు వారిని చేయి పట్టుకుని నడిపించే వినూత్న కార్యక్రమమే "జగనన్న ఆరోగ్య సురక్ష. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం గ్రామంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసిని, నందిగామ ఆర్డీవో కె.రవీంద్ర రావు, ఎంపిపి బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపిపిలు బండి మల్లిఖార్జున్ రావు, వెలగలేటి మాధవి, గ్రామ సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి. డీఎల్పీఓ శ్రీనివాస్, తహశీల్దార్ శంకరబాబు, వైద్యులు డాక్టర్ మధురిమ, ప్రవీణ్,సిడీపీఓ, కార్యదర్శి కనగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని తోలుకోడు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని క్షేత్రస్థాయిలో వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీలో 3,256 వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గారెడ్డి, ఉప సర్పంచ్ ఇంకొల్లు చంటి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామాభివద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నేత సామినేని వెంకట కష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యురాలు వుట్ల నాగమణి గ్రామ ఉప సర్పంచ్ బాడిస పాపారావు జిల్లా జగనన్న ఆరోగ్యశ్రీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోతిబాబు వైద్యాధికారిణులు డాక్టర్ ఇందిరా డాక్టర్ సుజని తహశీల్దార్ కె.కళ్యాణి సిడిపిఒ లక్ష్మీ భార్గవి ఎఒ సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** శనివారం మండలంలోని బలుసుపాడు గ్రామంలో ఎంపియుపి స్కూల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులు పాటు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం లాంటిదని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఐదు దశల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ వాహన మిత్ర లబ్ధిదారులకు రూ.పదివేలు మంజూరు చేసిన సందర్భంగా పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు. **వీరులపాడు :** వీరులపాడు మండలంలోని అల్లూరు గ్రామంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపు ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం ప్రారంభించి, వైద్యారోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

(కంచికచర్ల) చెవిటికల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

మైలవరంలో...

మైలవరంలో నిరసన తెలుపుతున్న దస్తావేజు లేఖరులు

కొనసాగుతున్న దస్తావేజులేఖర్ల నిరసన

ప్రజాశక్తి - మైలవరం : రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకువచ్చిన 2.0 వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్ల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు మైలవరంలో సబ్ రిజిస్టార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు చేస్తున్న నిరసన కార్యక్రమం శనివారం రెండో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెడుతున్న నిబంధనలు సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం వల్ల ఒక్కో రిజిస్ట్రేషన్ చేయాలంటే ఎంతో సమయం పడుతుందని అందులో తప్పులు దొర్లిన ఆ పని భారం అంతా దస్తావేజు లేకరి చేయాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన విధానం వల్ల దస్తావేజు లేఖరులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మరల పున:పరిశీలన చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మైలవరంలోని దస్తావేజులేఖరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల అరుంధతీ కొలనీలో జరుగుతున్న అభివద్ధి పనులను గ్రామ ఉప సర్పంచ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు శనివారం పరిశీలించారు. అరుంధతి కాలనీలో రోడ్ల సౌకర్యం లేక దశాబ్దకాలంగా ఆ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ చిన్న పాటి వర్షం కురిసినా రోడ్లు జలమయమై, బురదకయ్యలుగా మారి ప్రజలు రాకపోకలు ఇబ్బందులు పడేవారు. దీన్ని దష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ చొరవతో జిల్లా పరిషత్ నుండి అరుంధతి కాలనీలో సిసి రోడ్డు,ఇతర అభివద్ధి పనులకు 30 లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల మధు, వార్డు సభ్యులు గొర్రెపాటి రాజేష్, మాజీ ఎంపిటిసి శేషం వాసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడిని దర్శించుకున్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం రాఘవపురం గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాల్లో పూజలనందుకుంటున్న గణనాథుడిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ శనివారం ఉదయం దర్శించుకున్నారు. స్వామివారికి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచి మల్లాది రాణి, పిఎసిఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, నాయకులు భరత్‌కుమార్ రెడ్డి, పెద్దబాబు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బంతిపూలతో అలంకరణ

ప్రజాశక్తి - మైలవరం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కోట వెనుక ఉన్న రామాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్‌కి 112 కేజీల బంతిపూలతో శనివారం అలంకరించారు. మహిళలు భక్తి పాటలను ఆలపించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బంతిపూలతో అలంకరించిన వినాయకుడు

కార్యక్రమానికి హాజరైన వీర్ల జ్యోతిబసు, గాంధీ, ప్రసాద్, తదితరులు

పెనుగంచిప్రోలులో సంకల్ప సప్తా

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతత్వంలో యాస్పిరేషనల్ బ్లాక్ అభివృద్ధిలో భాగంగా సంకల్ప సప్తాః కార్యక్రమం జరిగింది. ఉమ్మడి కష్ణా జిల్లా ప్రజా పరిషత్ సిఇఒ వీర్ల జ్యోతిబసు, ఎంపిపి మార్కపూడి గాంధీ, ఎంపిడిఒ ఎస్.వి.ప్రసాద్, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, కొనకంచి సర్పంచ్ గోనెల దేవి గుమ్మడిదుర్రు సర్పంచ్ నక్క కమల, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు జి.శ్యాం కుమార్, టి.వీరబద్రరావు, బి.ఏడుకొండలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ వారు స్పందించి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను శనివారం ఆ సంస్థ కార్యాలయంలో అందజేశారు. ఏ కొండూరు మండలం రామచంద్రాపురం చెందిన పి.సావిత్రి ఇటీవల అనారోగ్య కారణంగా శాస్త్రచికిత్స చేయించుకుంది. నిరుపేద కుటుంబం కావడంతో ఇబ్బంది పడుతున్న విషయం మదర్ తెరిసా ట్రస్ట్ వారు తెలుసుకొని నిత్యావసరాలను అందజేశారు.

శంకుస్థాపన చేసిన రాఘవేంద్ర

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 28, 29వ వార్డుల్లో డ్రైనేజ్, రోడ్డు నిర్మాణ పనులకు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి పైప్ లైన్లు లేని ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు త్వరిత గతిన తీసుకొనుట జరుగుతుందని తెలిపారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్లకు తెలిపారు. ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను వాటి నాణ్యతలను పరీక్షించాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పందుల రోశయ్య, షేక్ సిరాజున్ సత్తార్, పట్టణ ఎస్‌టి సెల్ అధ్యక్షులు బద్దు నాయక్, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి వత్సవాయి మండలం మక్కపేట వాస్తవ్యులు మామిళ్ళపల్లి అప్పారావు, సరిత దంపతులు, మనస్విని రూ.10116/-లు విరాళంగా అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేషవస్త్రములు అందజేశారు. శ్రీ స్వామి వారి నిత్యకల్యాణ అలంకరణ నిమిత్తం 2 కేజీల 800 గ్రాముల వెండి మకరతోరణంను ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పందిళ్లపల్లి వాస్తవ్యులు అలవాల కళాసాగర్, అనన్య ఆలయ అర్చకులు పరంకుసం వాసుదేవాచార్యులు, తిరునగరి రామకష్ణమాచార్యులకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి సి జయప్రకాశ్ బాబు సమక్షంలో అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: స్వచ్ఛత ఈ సేవ అనే నినాదంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 26 నుండి 30 వరకు కెవికె పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. సమస్త చుట్టూ ప్రదేశాల్లో ఉన్న ప్లాస్టిక్, గాజు సీసాలు, వాటర్ బాటిల్స్ తొలగించారు. జాతీయ రహదారి పక్కనున్న కాగితాలు, సీసాలు, ప్లాస్టిక్ బాటిల్ పరిశుభ్రం చేశారు. రైల్వే కంప, వయ్యారిభామ తదితర కలుపు మొక్కలను తొలగించి ప్రదేశాన్ని అందంగా తయారు చేశారు. సంస్థలో పేరుకుపోయిన వ్యర్థాలు అయినటువంటి పాత కాగితాలు తొలగించారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కష్ణంరాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె సిబ్బంది మరియు సందర్శన నిమిత్తము వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పురపాలక సంఘం చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్రరావు అధ్యక్షతన శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజెండాలో 58 అంశాలు ప్రవేశపెట్టారు. ఈ మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి హాజరు కాకుండా మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వర రావు సెలవు పెట్టారు. పురపాలక సంఘం 10వ వార్డు పరిధిలోని చేతి పంపును ఒకరు వ్యక్తిగతంగా మోటార్ బిగించి ఉపయోగించుకుంటున్నారని 10వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్లకార్డులతో శాంతియుతంగా నేలపై కూర్చుని నిరసన తెలిపారు.

స్వామినాథన్‌కు నివాళులు

ప్రజాశక్తి - గంపలగూడెం: భారత దేశ ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ మతి పట్ల గంపలగూడెం మండలం కౌలు రైతు, రైతు సంఘాల నాయకులు గువ్వల సీతారామరెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ, స్వామినాథన్ భారతదేశ రైతాంగానికి ఎనలేని సేవలందించినట్లు వివరించారు. వ్యవసాయ రంగ సంక్షోభాన్ని నివారించాలన్న తపన స్వామినాథన్‌లో మరింత పెరిగి రైతులకు అనేక రూపాల్లో మేలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో చెరుకు వీరారెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, దివ్వెల నాగేశ్వరరావు, తేలూరి శాంతకుమారి, నాళ్ళ సత్యంబాబు, ఎం గోపాల్ రావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఉచిత వైద్యమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి జోగి

• పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభం

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-గూడూరు : పేద,మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గూడూరు మండలం పోసిన వారి పాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం మంత్రి జోగి రమేష్ ల్యాబ్‌లో స్వయంగా రక్తపోటు పరీక్ష చేయించు కున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఎంపీపీ సంగా మధుసూదన రావు, జడ్పిటిసి వేములు రంగబాబు, పోసినవారిపాలెం సర్పంచ్ పిండి వెంకన్న బాబు, ఎంపీడీవో సుబ్బారావు, తహసీల్దార్ విజయ ప్రసాద్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రైలు పేట నగరపాలక ప్రత్యేక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజల కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నమోదు విభాగం, మందుల విభాగం, ప్రయోగశాల విభాగం, వైద్యుల పరీక్షా కేంద్రాలను, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ మాసోత్సవ శిబిరాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఇటువంటి ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లాలో తొలిరోజు 26 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని, ఈ శిబిరాల్లో వైద్యులు సేవలందిస్తున్నా రన్నారు. వీరితోపాటు వైద్య ఆరోగ్యశాఖ బందాలు ఇందులో పాల్గొంటున్నా యన్నారు. ఆరోగ్య సమస్యకు వైద్యం అందించడంతో పాటు మందుల కిట్ ఉచితంగా అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శీలం భారతి, మాజీ డిప్యూటీ మేయర్ కవిత, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఎంహెచ్ ఓ,జి. గీతాబాయి, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక పాలశీతలీకరణ కేంద్రంలో "జగనన్నఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు గుడ్లవల్లేరు పంచాయతీ పరిధిలోని 413 మంది ప్రజలకు వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్ , ఎంపీటీసీ సభ్యులు శీరం రాధా కష్ణ వేణి, పెనుమాల పూర్ణ కవిత , చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్య వంతుడిగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష అని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. చల్లపల్లి మండలం చల్లపల్లి-1 సచివాలయం, ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసే శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, వక్కలగడ్డ, పాగోలు, కొత్త మాజేరు మంగళాపురం లక్ష్మీపురం నడకుదురు సర్పంచులు వల్లూరి ఉమా, తోట శ్రీనివాసరావు, కల్లేపల్లి లక్ష్మీ నారాయణ, తొక్కు నాగేశ్వరరావు కొల్లూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలపరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలోని ఎంపిపి స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంఎల్ఏ కైలే అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి గోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీటీసీలు చెదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, మండల జానకి రామయ్య (మున్నా), నామ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఘంటసాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఘంటసాలలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజిని కుమారి, జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ, ఏఎంసీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, సచివాలయం మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, తహసీల్దార్ రామానాయక్ పాల్గొన్నారు. ప్రజాశక్తి ఉయ్యూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష నగరపంచాయతీ ఛైర్మన్ వి.సత్య నారాయణ ప్రారంభించారు. పలువిభాగాల వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు చేశారు. కమిషనర్ పి.వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సోలె సురేశ్, కౌన్సిలర్ జంపాన పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-తోట్లవల్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరూ వినియోగించుకోవాలని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని చాగంటిపాడు ఎంపీపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామ సర్పంచి మర్రెడ్డి లక్ష్మీ ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి,జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,ఉపసర్పంచ్ మర్రెడ్డి శేసిరెడ్డి, మాజీ ఎంపీపీ కళ్ళ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో టి. స్వర్ణలత, తాసిల్దార్ కుసుమకుమారి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...

ఉయ్యూరు ఎస్ఐగా వాసు బాధ్యతలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణ ఎస్సైగా జి.వాసు శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మచిలీపట్నం స్టేషన్ నుండి వాసు బదిలీపై ఉయ్యూరు రాగా, ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్న వీరప్రసాద్ ఆస్టేషన్కు బదిలీ అయ్యారు. కాగా వీరప్రసాదు స్టేషన్ సిబ్బంది సత్కరించి వీడ్కోలు పలికారు.

గుడ్లవల్లేరు ఎస్ఐ బదిలీ

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేసిన ఎసేబు సాధారణ బదిలీలో భాగంగా శనివారం రిలీవైయ్యారు. నూతన ఎస్సై నియామకం అయ్యేంత వరకు ఎఎస్ఐ శ్రీనివాస్ ఇంచార్జ్ ఎస్ఐ గా కొనసాగుతారు.

రక్త దానంతో ప్రాణదానం

ప్రజాశక్తి-గన్నవరం : రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాల్సిన బాధ్యత యువకుల మీద ఉందని ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వేములపల్లి కోదండ రామయ్య కళాశాలలో శనివారం విజయవాడ లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మానవుడు విజ్ఞానపరంగా ఎంత ఎత్తుకు ఎదిగినా రక్తాన్ని తయారు చేయలేని పరిస్థితి ఉందన్నారు. మనిషి ప్రాణం కాపాడాలంటే రక్త దానమే మార్గమని అన్నారు. యువకులు రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు. సామాజిక అవగాహన పెంపొందించు కోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోపాటు సామాజిక సేవల్లో విద్యార్థులు పాల్గొనాలన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో 13 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజీనామా

ప్రజాశక్తి మోపిదేవి : రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తున్న చిలకలపూడి పాపారావు శనివారం వైఎస్ఆర్‌పికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. లేఖను తాడేపల్లి ముఖ్యమంత్రి కార్యాలయానికి అడ్రస్ చేస్తూ పంపనున్నట్లు పాత్రికేయులతో చెప్పారు. ప్రభుత్వ వైఖరితో విసిగి వేసారి పోయిన తాను వైఎస్ఆర్ సీపీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నా న్నారు. అవనిగడ్డ నియోజవర్గంలో జనసేన పార్టీ తరపున క్రియాశీలకంగా పనిచేయనున్న విషయాన్ని ధ్రువీకరించారు

శివకొండలుకు ఘన నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : మంచి వ్యక్తులకే జనంలో గుర్తింపు ఉంటుందని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి అన్నారు. శనివారం గన్నవరం మండలం మాజీ ఎంపీపీ పట్రా కవిత భర్త శివ కొండలు ప్రథన కూడిక లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల సౌరి మాట్లాడుతూ.. ఎంపీపీ గా పట్రా కవిత చేసిన సేవలు ప్రజల్లో గుర్తుండిపోయినట్లు చెప్పారు. ఆమె భర్త కొండలు కూడా జనంలో ఉండి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వంశీ, పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎల్లవేళలా అండగా ఉంటారని నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ అన్నారు. బాపులపాడు మండలం, రంగన్న గూడెం గ్రామానికి చెందిన జంగం హరిక హైద్రాబాద్ సిపెట్ లో ప్లాస్టిక్ మౌల్డ్ డిజైన్ కోర్సు చేస్తోంది. నిరుపేద కుటుంబానికి చెందిన హరిక ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో తను ఉండడంతో ఎమ్మెల్యే వంశీ సాయం చేసిన 35వేల రూపాయలను బాపులపాడు వైసిపి కార్యాలయంలో నక్క గాంధీ, ఎంపిపి ఎర్రగొర్ల నగేష్, జడ్పిటిసి గంగాభవాని విద్యార్థిని తండ్రి సీమోన్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు,తలారి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి పెదపారుపూడి : మండల విద్యాశాఖ కార్యాలయంలో జగనన్న విద్యా కానుక, నాడు -నేడురికార్డులను సమగ్ర శిక్ష ఏ.పీ.సి. ఫణిధూర్జటి శనివారం పరిశీలించారు. అనంతరం శనివారం మండల కేంద్రమైన పెదపారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. అనంతరం పిడి కాంప్లెక్స్ ను సందర్శించారు అనంతరం ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ సుభాన్ ,ఎంఈఓలు బొడ్డు శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు .

దస్తావేజు లేఖర్ల ఆందోళనకు సంఘీభావం

ప్రజాశక్తి-చల్లపల్లి : దస్తా వేజు లేఖర్ల వత్తి పరిరక్షణ సమితి పిలుపుమేరకు గత ఐదు రోజులుగా చల్లపల్లిలో నిర్వహిస్తున్న డాక్యుమెంట్ రైటర్ల ఆందోళనకు శనివారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సిపిఐ ఎం ఎల్ నాయకులు జనార్ధన్ సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విధానం వల్ల డాక్యుమెంట్ రైటర్స్ ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్యుమెంట్ రైటర్స్ ఉపాధి దష్టిలో పెట్టుకొని పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కస్తూరి వెంకట ప్రసాద్, తోట రాజశేఖర్, తాళ్లూరి హరిప్రసాద్, చిరువోలు రామకష్ణ ప్రసాద్, కామరాజు గడ్డ మోహన్, ఆకుల లక్ష్మీనారాయణ, తోట నాగేశ్వరరావు, వడ్లమూడి రాజశేఖర్, సోమిశెట్టి మాణిక్యాలరావు, మద్దాల నాగ సుబ్రహ్మణ్యం శిబిరంలో పాల్గొన్నారు

రెండవరోజు డాక్యుమెంట్ రైటర్ల సమ్మె

ప్రజాశక్తి-ఉయ్యూరు : రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 సాఫ్ట్వేర్ విధనాన్ని వ్యతిరేకిస్తూ ఉయ్యూరులో డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన సమ్మె శనివారం రెండవ రోజు కొనసాగింది. రిజిస్ట్రేషన్ శాఖలో నూతన విధానంవల్ల డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి తమ ఆందోళన తెలియజెప్పేదుకు పదిరోజులుపాటు కార్యాలయాలు మూసివేసి పెన్ డౌన్ చేస్తున్నామని అసోసియేషన్ నాయకులు మూర్తి, ప్రసాద్,వీరభద్రరావు తెలిపారు.

నాడు-నేడు పనులపై సమీక్ష

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఫణి అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని మండల విద్యా కేంద్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో పాల్గొన్న ఫణి పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులపై సమీక్షించారు. నాడు నేడు ద్వారా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అవ్వాలని, బెంచీలు, కరెంటు, తాగునీరు తదితర బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని అన్నారు. అయినపూడి, కపిలేశ్వరపురం, పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ షరాబంధిరాజు, జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుభాని, ప్రధానోపాధ్యాయులు దేవరపల్లి కోటయ్య, పైడికొండలపాలెం ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భాశయ కేన్సర్‌కు ఎఒఐలో అత్యాధునిక చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న 68 సంవత్సరాల మహిళలకు విజయవంతంగా చికిత్స అందించినట్లు కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఎఒఐ) కన్సల్టెంట్ క్లినికల్ అంకాలజి నిపుణులు డాక్టర్ అనిలా పాటిబండ్ల తెలిపారు. ఈసందర్భంగా కానూరులోని హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. రోగికి హైడ్రో, ఫ్యోమెట్రాతో గర్భాశయ కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని, కీమో రేడియోథెరపీ, ట్రాన్స్ సర్వికల్ హైడ్రోమెట్రా డ్రైనేజ్, బ్రాచిథెరపీతో సమగ్ర చికిత్స అందించినట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ అనేది అత్యంత సవాలుతో కూడిన వైద్యం అన్నారు. మల్టీ డిసిప్లినరీ విధానం, అధునాతన చికిత్సా పద్ధతులతో రోగికి ప్రత్యేక చికిత్స అందించినట్లు తెలిపారు. హాస్పటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ కానూరులో తమ వైద్య బృందం సాధించిన అద్భుతమైన విజయం అన్నారు. రోగులకు అత్యాధునిక చికిత్సను అందించడంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు.

అన్నదానానికి రూ.11 లక్షలు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం నందు ప్రతిరోజు జరుగు నిత్య అన్నదానం పథకానికి పడమట, విజయవాడకు చెందిన వెలగపూడి విజయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు రూ.11 లక్షలను వెలగపూడి ఉమామహేశ్వరరావు, విజయలక్ష్మి పేరున ఆలయ అధికారులను కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

వేణుగోపాలుని హుండీ ఆదాయం రూ:17 లక్షలు

ప్రజాశక్తి - గంపలగూడెం: నెమలి శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం శనివారం లెక్కించినట్లు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలిపారు.జూన్ 20, 2023 నుండి సెప్టెంబర్ 30 వరకు వచ్చిన హుండీ వివరాలు తెలిపారు. స్వామివారి హుండీలో రూ:16,76,872, అన్నదానం హుండీలో రూ:23,338, గోశాల హుండీలో రో:4,382, వెరసి రూ:17,04,592గా చెప్పారు. బంగారం 16 గ్రాముల 600 మిల్లీలు వెండి 1.కిలో 122 గ్రాములుగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నర్సరీ యజమాని మోసంపై స్టేషన్లో ఫిర్యాదు

ప్రజాశక్తి - గంపలగూడెం : తోట మూల లోగల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ మిర్చి నర్సరీ యజమాని తనను మోసం చేశాడంటూ గంపలగూడెం పోలీస్ స్టేషన్‌లో ఒక రైతు ఫిర్యాదు చేశాడు. తిరువూరు మండలం మునుకుళ్ల గ్రామానికి చెందిన తోట కోటేశ్వరరావు అనే రైతు తెలిపారు. తాను సాగు చేస్తున్న 6 ఎకరాలు మిర్చి తోటలో భాగంగా నారును పెంచేందుకు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ నర్సరీలో ఒప్పందం కుదుర్చుకోగా, తనను నిలువునా మోసం చేసినట్లు తెలిపారు.ఈ విషయంలో తాను భరించలేనంత ఆర్థిక నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు. సదరు విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశానని, తనకు ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు. అందువల్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కోటేశ్వరరావు ప్రజాశక్తికి వివరించారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి వత్సవాయి : వ్యాధి నిరోధక శక్తి పెంపొందించాలి అంటే పౌష్టికాహార అవసరాన్ని గ్రామ సర్పంచి నగేష్ అన్నారు. మండలంలోని డబ్బాకుపల్లి గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ అంగన్వాడి సెంటర్ నుంచి అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డబ్బాకుపల్లి, పెంట్యాల వారి గూడెం, పోలంపల్లి గ్రామాల అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ భార్గవి, ఏ సి డి పి ఓ నాగమణి, సూపర్వైజర్ సూపర్వైజర్ జ్యోతి కటక్షం, ఏఎన్ఎం రజిని, ఎంఎల్ హెచ్ పి శివరాధ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు..

భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చిత్తూరు జిల్లా వేణుగోపాలపురం గ్రామం వడ్డెర కులానికి చెందిన తోకల మునికృష్ణ, పద్మావతి దంపతుల కుమార్తె తోకల భవ్యశ్రీని ఈనెల 17వ తేదీన ముగ్గురు యువకులు ప్రేమ పేరుతో వేధించి, ఇంటినుంచి తీసుకెళ్లి అత్యాచారం, హత్య చేసి బావిలో పడేసిన వార్త కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కొత్తపేట వాగు సెంటర్‌లో గల వడ్డెర పేటలో వడ్డెర కులస్తులు శనివారం పశ్చిమ సిఐటియు నాయకులతో కలిసి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కమిటీ సభ్యులు ఆలకుంట శ్రీనివాసరావు, కుంచం లక్ష్మణ, సుర కనకారావు, చేపట్టిన ధర్నాకు పశ్చిమ సిఐటియు నాయకులు కె. సూరిబాబు, ఇ.వి. నారాయణ, సూర శ్రీనివాస్, ఎ. కమల సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన, ఇంటర్ చదువుతున్న తోకల భవ్యశ్రీని ముగ్గురు వ్యక్తులు ఈనెల 17వ తేదీన ఇంటి

ధర్నాలో పాల్గొన్న వడ్డెరలు, సిఐటియు నాయకులు

నుంచి తీసుకెళ్లి హత్యచేసి బావిలో పడేయటం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, సంబంధిత కుటుంబానికి న్యాయం చేయాలని వడ్డెర నాయకులు, ఐద్వా నాయకులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కొరదల నాగరాజు, శివరాత్రి సైదులు, ఆలకుంట విజయ్, శివరాత్రి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం మరియు వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, పేర్కొన్నారు. శనివారం విజయవాడ తమ్మలపల్లి క్షేత్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంభారావ సమైక్య స్ఫూర్తి దినోత్సవ వేడుకల్లో శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ నాయకులు దేవినేని అవినాష్ జగన్నాథ శ్రీ ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం బీసీల పక్షపాతిగా పనిచేస్తుందని బీసీలు, విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పాటున అందించేందుకు అవసరం అయినా అన్ని

సమావేశంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ దువ్వూరి నరసింహ చారి, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ కే సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ టి రంగబాబు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి నిరసనలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు, అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని 21 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో, ముక్త్యాల గ్రామ సర్పంచ్ షేక్ అస్మతున్ ఉమ్మర్, ముక్త్యాల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంబాల రవికుమార్, జయంతిపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భుక్యా వాచ్య, కార్యకర్తలు నిరాహార దీక్షల్లో కూర్చున్నారు. వీరికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. **తిరువూరు :** చంద్రబాబు నాయుడు పైన పెట్టిన అక్రమ కేసులు అరెస్టుకు నిరసనగా తిరువూరు పట్టణంలోని జైభావి సెంటర్ లో టిడిపి నాయకులు చేపట్టిన రిలేనిరాహార దీక్ష 18వ రోజు శనివారం కూడా కొనసాగింది. మాజీ మంత్రి, తెదేపా జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, నాయకులు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలం పెద్దాపురంలో గ్రామ టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మోత మోగిద్దాం కార్యక్రమాన్ని జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎఎంసి మాజీ ఉపాధ్యక్షులు పసుపులేటి పుల్లారావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు బలుసుపాటి బాబురావు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టు పట్ల దేశ విదేశాల్లోని ప్రజలు కూడా రోడ్లమీదకు వచ్చి ఆయన అక్రమ అరెస్టును ఖండిస్తున్నారని టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ అన్నారు. శనివారం పశ్చిమ టిడిపి కార్యాలయంలో జరిగిన టిడిపి నాయకుల నిరాహారదీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతు తెలుగుదేశంతో జనసేన వామపక్షాలు కలయిక జగన్ పతనానికి నాంది అని అన్నారు.**వన్‌టౌన్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, టిడిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయం వద్ద శనివారం మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచన మేరకు ఎం.ఎస్ బేగ్ సారధ్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి 7 గంటల నుండి 7.05 నిమిషాల వరకు అక్రమ అరెస్టుతో జైలులో ఉన్న చంద్ర బాబుకి మద్దతుగా సైకో పాలకులకు వినిపించేలా "మోత మోగిద్దాం" కార్యక్రమం నిర్వహించారు. **నందిగామ:** రైతుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు, జనసేన నాయకులు కార్యకర్తలు 18వ రోజు రిలేనిరాహార దీక్షలు నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య దీక్షలు ప్రారంభించారు. పలువురు న్యాయవాదులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా శనివారం రాత్రి టిడిపి ఆధ్య ర్యంలో నాయకులు, కార్యకర్తలు మోత మోగించారు. పళ్లెతో, విజిల్స్ లతో, బోరతో, తప్పెట్లతో మోత మోగించారు.**విజయవాడ అర్బన్ :** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నారాబ్రాహ్మణి పిలుపుమేరకు మోత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద శాసన సభ్యులు గద్దె రామమోహన్ నేతృత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున తేదేపా శ్రేణులు, అభిమానులు, మహిళలు పాల్గొని మోత మోగించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులుగ ద్దె రామమోహన్‌తో పాటు జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనూరాధ,కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, అడపా నాగేంద్ర, జనసేన నాయకులు గాదిరెడ్డి అమ్ములు, నర్రా కిషోర్, గద్దె ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

విజిల్స్ డప్పులతో నిరసన తెలుపుతున్న గద్దె. తదితరులు

మాట్లాడుతున్న జడ్జి వి లక్ష్మీ రాజ్యం

చట్టాల గురించి తెలుసుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : వృద్ధులకు ఎటువంటి సమస్యలు వచ్చినా చట్టపరంగా న్యాయశాఖ తోడ్పాటు అందిస్తుందని నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి.లక్ష్మీ రాజ్యం పేర్కొన్నారు. నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, అక్టోబర్ ఒకటవ తేదీన సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా శనివారం రాత్రి మాగల్లు గ్రామంలో ఖాసీం అండ్ ఖాసీం వృద్ధాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు న్యాయవాది బొబ్బిళ్ల పాటి భాస్కర రావు అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞానసదస్సులో ముఖ్య అతిథిగా జడ్జి వి.లక్ష్మీ రాజ్యం పాల్గొని మాట్లాడారు. వద్ధుల యొక్క చట్టాల గురించి, వారి సంరక్షణ, పోషణ గురించి, అవగాహన కల్పించారు. ఆశ్రమ నిర్వాహకురాలు హసీనా బేగం, కరిముల్లా, నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం, ఎజిపి మట్టా ప్రసాద్, ఎక్కిరాల హనుమంత రావు, న్యాయవాదులు గుర్రాల వెంకటరత్నం, కొమ్మినేని మాహేశ్వరావు, కస్తాల నూతన, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న అధికారులు

ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలో శనివారం జగ్గయ్యపేట వ్యవసాయ ఎడిఎస్ భవానీ ఈ క్రాఫ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ రైతులు మండలంలో ఇప్పటికే 95 శాతం పంట నమోదు చేయించుకున్నట్లు తెలిపారు. రైతులు ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకోకపోతే ఆయా గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించి తప్పనిసరిగా పంట నమోదు, ఇకేవైసి చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ వి వరలక్ష్మి, వీఆర్ఎ యుగంధర్, రైతులు పాల్గొన్నారు.

అడుగడుగునా అధికార దుర్వినియోగం

ప్రజాశక్తి-వన్‌టౌన్ : వాహనమిత్ర పేరుతో ప్రభుత్వం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిపిఎం నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనమిత్ర పథకానికి అర్హులైన డ్రైవర్లు, షీ ఆటోల మహిళా డ్రైవర్లకు బదులుగా డ్వాక్రా మహిళలను వారం రోజులుగా బెదిరింపులకు గురిచేసి పెద్ద ఎత్తున తరలించారని మండిపడ్డారు.

కళ్లకు గంతలతో వినూత్న నిరసన

ప్రజాశక్తి- భవానీపురం : మహాత్మాగాంధీ ఆశయాలు సదా ఆచరణీయమని, స్వార్ధపు రాజకీయ నాయకులు, క్రిమినల్స్ చేతుల్లో చిక్కి కనుమరుగౌతున్న ప్రజాస్వామ్యాన్ని తెరపైకి తేవాలని తన ప్రయత్నం అని గాంధీదేశం ట్రస్ట్ వ్యవస్థాపకులు గాంధీ నాగరాజన్ అన్నారు. మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన 30వ తేదీన ఆయనకు నివాళులు అర్పిస్తూ ప్రతినెలా 30వ తేదీన తన కళ్లకు గంతలు కట్టుకొని ఆ మహనీయునికి నాగరాజన్ నివాళు లర్పిస్తున్నారు.

నిరుపయోగంగా రైతుబజారు

- అసాంఘిక కార్యకలాపాలకు నిలయం
- పట్టించుకోని అధికారులు

ప్రాంగణంలో మందుసీసాలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : సామాన్యులకు తక్కువ ధరలకు కూరగాయలు అందించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతు బజారును ఏర్పాటు చేశారు. అక్కడ కూరగాయలే ఉండాలి గానీ.. అధికారుల నిర్లక్ష్యంతో సరైన నిర్వహణ లేక అసాంఘిక కార్యకలా పాలకు అడ్డాగా మారిందనే చెబుతున్నాయి అక్కడి దశ్యాలు. సాయంత్రం, రాత్రి సమయాలలో మందు బాబులు తిష్టవేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నారు. బాపులపాడు మండలం తాసిల్దార్ కార్యా లయం రోడ్ మహాత్మా గాంధీనగర్ లో ఏర్పాటుచేసిన రైతు బజార్ నిరుపయోగంగా మారింది. సుమారు 40 దుకాణాలు ఉండేటట్టుగా 2014 సంవత్సరంలో మూడు రేకుల షెడ్డులతో రైతు బజార్ నిర్మాణం చేశారు. కానీ అక్కడ కూరగాయల దుకాణాలు ఎవరూ ఏర్పాటు చేయక పోవడంతో నేడు మందు బాబులకు అడ్డాగా మారింది. ప్రజల అవసరాలకు సంబంధించి నిధుల మంజూరులో క్షణం కూడా ఆలోచించ కుండా నిధుల విడుదల చేస్తుంటే, స్థానిక అధికారులు మాత్రం నిర్లక్ష్యంతో అవన్నీ పూర్తిగా బూడిదలో పోసిన పన్నీరు అన్న చందంగా మారుతు న్నారనే చెప్పాలి. రైతు బజార్ లో తాగుబోతులు మద్యాన్ని సేవించి, ఆ సీసాలను అక్కడే పగలగొట్టిన వాటి ముక్కలు దర్శిమిస్తున్నాయి. రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు మార్కెటింగ్ శాఖ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో నిరుపయోగంగా ఉంది. రైతు బజారులో దుకాణాలు పెట్టడం వల్ల వినియోగదారులు రాక, తమకు బేరాలు ఉండడం లేదని రైతులు, వర్తకులు రైతు బజారును వినియోగించేందుకు ఆసక్తి చూపలేదు. రోడ్డుపైనే కూరగాయలు అమ్ము తున్నారు. పంచాయతీ పాలకవర్గం, అధికారులు పట్టించుకోక వారు రైతులకు అవగాహన కల్పించడం లేదు. రైతు బజార్‌ను రైతులు వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులది. అయితే దాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు వారు దష్టిపెట్టడం లేదు. రైతు బజారు వైపు కన్నెత్తి చూసిన పాపానపోలేదు.దీంతో రైతు బజారు పశువుల నిలయంగా, మందు బాబుల అడ్డాగా తయారైంది. ప్రభుత్వ నిషేధిత గుట్కా కవర్లు కూడా కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయంటే, అధికారుల నిర్వహణ తీరు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. రైతు బజార్ యొక్క ప్రధాన ద్వారం పక్కనే తాగి పడేసిన మద్యం సీసాల దర్శనం ఇస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కనీసం శుభ్రపరచడానికి పంచాయతీ సిబ్బందిని కూడా పంపక పోవడం గమనార్హం. స్వచ్ఛ సర్వేక్షన్ అంటూ అవార్డులు పొందుతున్న గ్రామంలో ఇంత అధ్వాన్నం ఏంటంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాయంత్రం, రాత్రిలు చీకటిపడితే చాలు కాలేజ్ చదివే యువకులు, మరికొంత మంది ఆకతాయిలు యువకులు అక్కడ తిష్టవేసి మద్యం సేవిస్తూ సిగరేట్లు తాగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు స్థానికుల నుండి ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. మద్యం మత్తులో ఆ ప్రాంతంలో అటుగా వెళుతున్న మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అక్కడ సానికులు తెలిపారు. ఇలాంటివి తరచుగా జరుగుతున్నా యని పోలీసులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. పోలీసులు నైట్ బీట్ కు వచ్చిన అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. పోలీసులు నైట్ బీట్ లోను, సాయంత్రం సమయంలో నిఘా పెట్టాలని, మందుబాబులను , ఆకతాయి యువకులను అదుపులోకి తీసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడడంతోపాటు రైతు బజార్లు వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక రాజేందర్‌నగర్‌లోని అంబేద్కర్ భవన్‌ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి 79 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా యిఔష్ణాజిల్లా ఆదిమాధ్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ వి.మురళీకృష్ణ, పట్టణ సిఐలు శ్రీనివాసరావు, బి.తులసీ దర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమాంధ్ర సంఘం కష్ణా జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, ఎస్సీ సంఘం నాయకులు కంచర్ల సుధాకర్, వేల్పుల నాగబాబు, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలని ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సిసిఆర్సి ఉన్న ప్రతి కౌలు రైతుకు పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామూహిక రాయభారం కార్యక్రమంలో భాగంగా శనివారం లీడ్ బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి పి. రంగారావు మాట్లాడుతూ సిసిఆర్సి వచ్చిన ప్రతి కౌలు రైతుకు పంట రుణాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, వ్యవసాయ రుణ ప్రణాళికలో పది శాతం కౌలు రైతులకు ఇవ్వాలని నిర్ణయించారని కానీ ఎక్కడ ప్రభుత్వ ఆదేశాలు అమలు కాలేదన్నారు. కౌలు రైతులు రుణాలు కోసం వెళితే చుట్టుపక్కల బ్యాంకులు నుండి ఎన్ ఓ సి, తీసుకు రమ్మంటున్నారని కొన్నిచోట్ల యజమాని సంతకం, పట్టాదారు పాస్ పుస్తకం కావాలని అడుగుతున్నారని ఇలా అయితే కౌలు రైతులకు రుణాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. అలాగే భూ యజమాని రుణం తీసుకొని ఉంటే ,సిసిఆర్సి ఉన్న కౌలు రైతులు బయట అధిగ వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేసి అప్పులు పాలవుతున్నరన్నారు. కాబట్టి కౌలు రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆప్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు 36 వేలు రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యజమాని సంతకం, ఎన్‌ఓసి , ఫైనాన్స్ మొదలగు షరతులు విధించరాదన్నారు. అనంతరం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జయవర్ధన్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు టి వి.లక్ష్మణ స్వామి, గౌరిశెట్టి నాగేశ్వరావు, వాకా రామచంద్ర రావు,కె.శివ నాగేంద్ర రావు, తదితరులు ఉన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

కెయు ఆధ్వర్యంలో స్వచ్ఛసముద్ర తీరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సముద్ర తీర ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పటమే లక్ష్యంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం చేపట్టారు. మచిలీపట్నం మండలం మంగినపూడి బీచ్ సముద్ర తీరం వెంబడి ఉన్న చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్ సి సి విద్యార్థులు తొలగించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్న16 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ సంసర్ సింగ్ మాట్లాడుతూ బీచ్‌లో చెత్తను వేయడం వల్ల కలిగే దుష్ప్రభావాలు తద్వారా పర్యావరణం కు జరిగే నష్టం పై నేటి తరానికి అవగాహన కల్పించడం ప్రతి వక్కరి భాధ్యత అన్నారు. నీటి వనరుల సంరక్షణను మన దినచర్యలో భాగంగా చేసుకోవడం ద్వారా మనం మన నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోగలమన్నారు. పర్యావరణం బాగుంటేనే ప్రపంచం బాగుంటుందని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా సముద్ర జీవరాశు లకు మేలు కలుగుతుందని ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. డి.రామశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు డా. ఆర్. విజయ కుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నంలోని నిర్మల, సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలల, హిందూ, నోబుల్ కళాశాలల ఎన్‌సీసీ విద్యార్థులు మరియు ఎన్‌సీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం '

ప్రజాశక్తి-గూడూరు : ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం కోసమే 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెడన మండలం ఉరిమి సచివాలయ పరిధిలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు గంధం విజయలక్ష్మి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాన భైరవ లింగం, పెడన ఎంపిపి రాజులపాటి వాణి, పెనుమల్లి సర్పంచ్ గరికపాటి రామానాయుడు, తహసిల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీవో వీ. రెడ్డయ్య పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న మంత్రి

గుర్తింపు కార్డులకు 6లోగా దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : కృష్ణాజిల్లాలో వివిధ కళారంగాల్లో (జానపద, సాంఘిక, పౌరాణిక నాటకాలలో అనుభవం కలిగిన కళాకారులు ఇంతవరకు గుర్తింపు కార్డులు పొందని వారు ఎవరైనా ఉంటే నూతనంగా కళాకారులు గుర్తింపు కార్డులు పొందేందుకు అక్టోబర్ 6వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యమ్. వెంకటేశ్వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారులు గుర్తింపు కార్డు పొందేందుకు స్థానిక మండల తహసీల్దారు నుండి ధవీకరణ పొందిన దరఖా స్తును తగిన ఆధార పత్రాలు, బ్లడ్ గ్రూప్, ఆధార్ కార్డు ప్రతులతో పాటు ఈ కార్యాలయానికి సమర్పించాలని ఆయన కోరారు.

క్లౌడ్ కంప్యూటింగ్‌లో సర్టిఫికెట్ కోర్సుపై శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర నైపుణ్యాబివృవద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ కంప్యూటింగ్ లో సర్టిఫికెట్ కోర్సును గతనెల 25 నుండి 30 వరకు నిర్వహించినట్లు జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన 357 మంది కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కు చెందిన మూడో సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ శిక్షణ పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణలో క్లౌడ్ కంప్యూటింగ్ ఆవశ్యకత, ప్రస్తుత విద్యా విధానంలో దాని ప్రాముఖ్యత, వివిధ బహుళ జాతి కంపెనీలలో కొలువుకు క్రౌడ్ కంప్యూటింగ్ కు ఉన్న ప్రాధాన్యతను వివరించి, తగిన తర్ఫీదును ఇచ్చారు. విద్యార్థుల సందేహాలను శిక్షకులు కార్యాశాలలో నివత్తి చేశారు. రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ నుండి శిక్షణ ఇచ్చుటకు ట్రైనర్స్ గా రామకష్ణ, రేవతి దేవి లు పాల్గొన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి విక్టర్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎంఆర్ సిహెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి రవీంద్రబాబు, సిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎం బాబురావు, ఎస్ పి ఓ సి డాక్టర్ సిహెచ్ సురేష్ బాబు, కోఆర్డినేటర్ కె నందిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మూగజీవాల పట్ల క్రూరంగా ప్రవర్తించకూడదని, జంతు సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో యానిమల్ బర్త్ కంట్రోల్, జంతు వధ శాలల పరిశీలన , జంతుబలి నిషేధం, జంతువుల పట్ల క్రూర ప్రవర్తన నివారణ, మూగజీవాల అక్రమ రవాణా, గోహత్య నిర్మూలన, తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాలాచోట్ల నివాసాల మధ్య కోతుల బెడద వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్య పరిష్కరించాలని కోరుతూ స్పందనలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పశువులను రోడ్లపైకి వదలటం వల్ల, రాత్రుళ్ళు పశువులు రోడ్లపై సంచరించడం వల్ల ప్రమాదాలకు కారణం అవుతున్నాయని, ఈ సమస్య నివారణకు మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలన్నారు. కంకిపాడులో గోశాల ఏర్పాటుకు భూమి కేటాయించగా, జిల్లాలో మరో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలన్నారు. వీధుల్లో కుక్కలు సంచారం వల్ల సమస్యలు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జంతు సంక్షేమ చట్టాల అమలుకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ డి. శ్రీనివాసరావు, డిడి ఎన్. నాగభూషణ బాబు, ఏడీలు జేవి రమణయ్య, కే బాబురావు, రామశేఖర్, ఎం జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహన అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ -2023లో భాగంగా శనివారం నగరంలోని బిఆర్‌టిసి రోడ్డు పడవలరేవు వంతెన వద్ద రాష్ట్ర స్థాయి మారథన్ రెడ్ రన్ 5కె రన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జెండా ఊ ఎ ప్రారంభించారు.

ఘనంగా సచివాలయ వ్యవస్థ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలైన సందర్భంగా శనివారం విజయవాడలో 'జగనన్నకు వందనం' పేరుతో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. నగరంలోని ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో

అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డి చేతులమీదుగా కార్యక్రమ వివరాల బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.జాని పాషా మాట్లాడుతూ జగనన్నకు వందనం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.కె.సుభాని, రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎం.శశిధర్, న్యాయ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్.అర్జున, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ బి.శ్వేత, ఎన్‌టిఆర్ జిల్లా సహ అధ్యక్షులు కె.స్టాలిన్ పాల్గొన్నారు.

నేడు జాషువా పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి – విజయవాడ : మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి సందర్భంగా 'పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్, దుగ్గిరాల వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 1న స్థానిక 'రాఘూర్' గ్రంథాలయంలో జాతీయ

స్థాయి జాషువా పురస్కారాల ప్రదానం చేస్తామని జాషువా స్మారక కళాపరిషత్ అంతర్జాతీయ అధ్యక్షులు పెద్దేటి యోహాను తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యోహానుతోపాటు జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మా రెడ్డి, రంగం రాజేష్, టి.కష్ట, దళిత మహాసభ కష్ణా జిల్లా కన్వీనర్, గడ్డం విజయరావుపాల్గొన్నారు.

'పశ్చిమ' సమస్యలను విస్మరించిన సిఎం

ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - భవానీపురం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పశ్చిమ నియోజకవర్గానికి ముచ్చటగా మూడోసారి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించకుండా వెళ్లిపోయారని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ విమర్శించారు. సెప్టెంబర్ 25 నుండి 30వ తేదీ వరకూ సిపిఎం చేపట్టిన ప్రజా గర్జనలో భాగంగా శనివారం ఆ పార్టీ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డి.వి.కృష్ణ మాట్లాడుతూ కొండ ప్రాంతంలోని ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ చేయాలని, షేక్ రాజా హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కేటాయించాలని, వన్‌టౌన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఎర్ర కట్ట బ్రిడ్జిని,

తహశీల్దారు కార్యాలయ అధికారికి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు డి.వి.కృష్ణ, బోయి సత్యనారాయణ తదితరులు

రోడ్డును విస్తరించాలని, పంజా సెంటర్ నుండి కరుణా హోటల్ వైపుకు మినీ ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. ఇళ్లకు నీటి మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని, చెత్తపై పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాదుడే బాదుడు అన్న చందంగా విద్యుత్ ఛార్జీలు పెంచారని తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిటి. శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, పార్టీ నాయకులు ఎం.కొండా రెడ్డి, కె.సూరిబాబు, ఎస్.సుబ్బారెడ్డి, పుల్లయ్య, సూరా శ్రీను, కె.లక్ష్మణరావు, ఐద్వా నాయకులు కుండనాల శేషుమణి, విక్రం లక్ష్మి, సుకుంద తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 16వ అదనపు జిల్లా జడ్జి నందిగామ వారి కోర్టులో
G.W.O.P. No. 66/2023.

Between:-
పసుపులేటి సరోజిని ...పిటీషనర్
మరియు
ఉన్నం గిరిధర్ ....రెస్పాండెంట్

ప్రకటన

పై కోర్టు వారి ఎదుట ది. 16 -10- 2023 వ తారీఖున ఉదయం గం. 10.30 ని.లకు రెస్పాండెంట్ కి ఎట్టి అభ్యంతరములు ఉన్న తెలుపుకొనే నిమిత్తం వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున హాజరు కాని యెడల మీ పరోక్షమున సదరు దావాలో తీర్మానించబడును.

ఇట్లు
వేమూరు సత్య నారాయణమూర్తి,
వి.వి.ఎల్.ఎన్ . పూర్ణేష్ పిటిషనర్ తరపు న్యాయవాదులు. నందిగామ
ది. 26-9-2023.

ఘనంగా బిఎస్‌ఎన్‌ఎల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అక్టోబర్ 1వ తేదీన బిఎస్‌ఎన్‌ఎల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ చుట్టుగుంట బిఎస్‌ఎన్‌ఎల్ భవనంలో ఉద్యోగులు మానవహారం నిర్మించారు. బిఎస్‌ఎన్‌ఎల్ అక్షరాల రూపంలో ఏర్పాటు చేసిన ఈ మానవహారం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. ఉద్యోగులంతా బిఎస్‌ఎన్‌ఎల్ ఏకరూప దుస్తులను ధరించి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిఎస్‌ఎన్‌ఎల్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.శేషాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4జి సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంకా విజయవాడ జనరల్ మేనేజర్ వై.రవీంద్ర నాథ్, సర్కిల్ కార్యాలయ ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి : కాల్వలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు వ్ రైవస్ కాల్వలో వినాయక విగ్రహం నిమజ్జనం చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బత్తుల శ్రీకాంత్ అలియాస్ శామ్యూల్ (19) అనే యువకుడు ప్రమాదవశాత్తూ మరణించాడు. సాయినగర్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న శ్రీకాంత్ నిమజ్జన సమయంలో కాల్వలో పడి గల్లంతయ్యాడు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా, కాల్వలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA
S.O.P.No 9 / 2023

Between:
1. Pernapati Padmavathi is the wife of Subramanyam Achari,Aged about 57 years, Hindu, House Wife D.No.37/10-1. Road No.4 kondayapalli Kadapa Post and Mandal, Sri Y.S.R. Kadapa District
2. Pernapati Subramanyam Achari is the son of Lakshmaiaha Achari, aged about 67 years Hindu. D.No.37/10-1 Road No. 4 Kondayapalli Kadapa Post and Mandal,YSR Kadapa District

......Petitioners

And

1. Chalapaku Lakshmi @ Ruchitha, Daughter of Nageswar Rao, Hindu, Resident of D.No 5-7-27/6 Prizeerpeta, Chittinagar . Vijayawada 520001, Krishna District
2. Star Union Dia-ichi Life Insurance CompanyLimited represented by Its Manager, D.No. 23-08-165/2B LS 3 Complex 2 Floor,AIR By pass road, New Bajaj Colony, Tirupathi 517502

.... Respondents.

GENERAL PUBLICATION

పై ఎస్.ఓ.పి. నందు పిటిషనర్లు కొడుకు అయిన పర్నపాటి శ్రీకాంత్ తన జీవిత కాలంలో రెండవ ప్రతివాది కార్యాలయము నందు షెడ్యూలు దాఖలా పాలసీ ను డిపాజిట్ చేసి యున్నారు. పి. శ్రీకాంత్ మరణించినందున పై పాలసీ డిపాజిట్ పైకమును రాబట్టు కొనుటకై పిటిషనర్లు సదరు ఎస్. ఓ.పి. ను దాఖలు చేసియున్నారు. సదరు సక్సషన్ సర్టిఫికేటు కొరకు ఇండియన్ సక్సషన్ చట్టం 1925 లోని సెక్షన్ 372 ప్రకారం సక్సేషన్ ఓరిజినల్ పిటిషన్ ను పైన తెలిపిన ప్రతివాదుల పైన దాఖలు చేసియున్నారు. సదరు ఎస్.ఓ.పి. 30-10-2023 వ తేదీన పైన తెలిపిన కోర్టు నందు వాయిదా యున్నది. ఎవ్వరికైనా ఆక్షేపణలు వున్న ఎడల పై కోర్టు నందు ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలెనని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

SCHEDULE
Death benefit amount of Rs. 5,12,725/- payable by the second respondent under Policy No. 01848087 relating to the deceased policy holder Pernapati Srikanth with interest if any payable on it.
// BY ORDER OF THE COURT //

ఇట్లు
M. SURESH KUMAR,
Sk.JAKEER HUSSAIN
Advocates, Kadapa.
Phone: 9440673990
8125088116

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంగళగిరి
ఐ.ఎ.నెం.228/2020 ఇన్ ఓ.ఎస్.నెం. 63/2019

మధ్య:
కొల్లిపర నాగేశ్వరరావు (డైడ్) మరియొకరు ...వాదులు/పిటీషనర్స్
మరియు
యలమంచిలి సూరయ్య మరియు ఇతరులు ...ప్రతివాదులు/రెస్పాండెంట్స్

టు:
ప్రతివాది/రెస్పాండెంట్ నెం.4: ఘన్నమనేని రమేష్ బాబు, తండ్రి సూర్యనారాయణ, హిందూ, వయస్సు 49 సం.లు, నివాసం డో.నెం.59ఎ-8/11-6/3, ప్లాటు నెం.103, మారుతీ కోఆపరేటివ్ కాలనీ, పటమట, విజయవాడ.

పై నంబరు దావాలో ప్రతివాది నెం.4 అయిన మీకు నోటీసు నిమిత్తం పై కోర్టు వారు ది.09-11-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:09-11-2023

ఇట్లు
కె.వకుళాదేవి,
జి.ఎన్.స్వామి,
న్యాయవాదులు,
ఛాంబర్ నెం.2, 2వ ఫ్లోర్,
ఎ.ఎస్.రామారావు హాల్, గవర్నర్‌పేట,
విజయవాడ, **విజయవాడ-520002,**
ది.30-09-2023 **సెల్ నెం.9392922017.**

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 2వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
ఇ.పి.నెం.29/2014 ఇన్ ఓ.ఎస్.నెం. 584/2011

మధ్య:
కొల్లి బాల కోటిరెడ్డి ...డి.హెచ్.ఆర్.
మరియు
కలకోట శ్రీనివాసరెడ్డి ...జె.డి.ఆర్.

పై నెంబరు ఇ.పి.ని డిహెచ్‌ఆర్ తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసినారు. సదరు ఇ.పి.లో పై కోర్టువారు జెడిఆర్ యొక్క షెడ్యూలు దాఖలాస్తిని వేలం వేయుటకు ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు ఇ.పి. ది.13-10-2023వ తేదీన వేలం నిమిత్తం వాయిదాకి ఉన్నది. కావున సదరు తేదీన ఉ.10-30 గం.ల లగాయితు పై కోర్టువారి సమక్షంలో జరుగు వేలంలో కావలసిన వారు పాల్గొని పాడుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారు గారి యిలాకా, కంకిపాడు మండలం, కుందేరు గ్రామం, రీ సర్వే నెం.252/1, 252/2 దాఖలా య.1.40 సెంట్లు శేరి పల్లం భూమికి హద్దులు: తూర్పు: కలకోట వీరారెడ్డి గారి ఆస్తి, దక్షిణం: కలకోట శ్రీనివాస రెడ్డిగారి ఆస్తి, పడమర : కలకోట వెంకట కృష్ణారెడ్డి గారి ఆస్తి, ఉత్తరం: రోడ్డు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేది:13-10-2023
హియరింగ్ తేది:
అమీనా విలువ:19,00,000/-
డిహెచ్‌ఆర్ విలువ:15,00,000/-

ఇట్లు
కె.వకుళాదేవి,
జి.ఎన్.స్వామి,
న్యాయవాదులు,
ఛాంబర్ నెం.2, 2వ ఫ్లోర్,
ఎ.ఎస్.రామారావు హాల్, గవర్నర్‌పేట,
విజయవాడ, **విజయవాడ-520002,**
ది.30-09-2023 **సెల్ నెం.9392922017.**

మొదటిపేజీ తరువాయి

తగ్గిన ఖరీఫ్ సాగు

నమోదు ప్రక్రియ పూర్తవుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాలోని నాలుగు మండలాల్లో 100 శాతం ఈ క్రాప్ నమోదు పూర్తయింది. పెనుగంచిప్రోలు మండలంతోపాటు ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట, విజయవాడ నార్త్ మండలాల్లో వంద శాతం పంటలను నమోదు చేశారు. ఇక కంచికచర్ల మండలంలో అత్యల్పంగా 79 శాతం మాత్రమే ఆన్‌లైన్లో నమోదు చేశారు. ఇక వత్సవాయి మండలం పరిధిలో 95శాతం, విజయవాడ రూరల్‌లో 91, రెడ్డిగూడెంలో 91, వీరులపాడులో 91, ఏ.కొండూరులో 91, నందిగామలో 90 శాతం చొప్పున ఈ క్రాప్ నమోదు జరిగింది. వీటితోపాటు చందర్లపాడులో 89 శాతం, గంపలగూడెంలో 89, జికొండూరులో 89, విస్సన్నపేటలో 87, తిరువూరులో 86, మైలవరంలో 83 శాతం చొప్పున పంటల నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. ఈక్రాప్ నమోదు యాప్‌లో కొన్ని సాంకేతికపరమైన సమస్యలు తలెత్తడం, సర్వర్ బిజీగా ఉండటం, తీసిన ఫోటోలు సకాలంలో అప్‌లోడ్ కాకపోవడం, సిగ్నల్స్ సరిగా అందకపోవడం వంటి సాంకేతిక కారణాలు ఈ ఆలస్యానికి కారణమని చెబుతున్నారు.

స్టేషన్లో విద్యార్థులను పరామర్శిస్తున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

అరెస్టుల పర్వం

రోడ్డు, లెనిన్ సెంటర్ మీదుగా ధర్నాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శాంతియుతంగా ధర్నాచౌక్‌లో నిరసన తెలుపుతున్న నేతలను, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. బలవంతంగా వ్యాన్‌లోకి ఈడ్చిపడేసారు. అరెస్టు చేసిన అనంతరం సుమారు 50 మందిని అజిత్ సింగ్ నగర్ పోలీసుస్టేషన్‌కు, 49 మందిని వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. ప్రసన్న కుమార్, ఎ.అశోక్, రాష్ట్ర నాయకులు వినోద్, కిరణ్, వినోద్, వెంకటేశ్వరరావు, ఎం. సోమేశ్వరరావు, షేక్. జాహీదా, సౌమ్య, రాము, రంగప్ప, రవి, సూరిబాబు, సమరం, సమీరా, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్, నగర నాయకులు కుమార స్వామి, మన్మధ, మాధవ్, రాజు, తదితరులు ఉన్నారు.

SRK FOUNDATION
Enikepadu, VIJAYAWADA
Ph: 2843839, 8374956444
Email: srktech@gmail.com
SPOT Admissions 2023-24 B.Tech I Year, B.Tech (LE)
Spot Admissions for EAPCET -2023 & ECET-2023 vacancies will be filled in the following college on 04-10-2023 at 9-30 onwards as per guidelines issued by the convener.
SRK INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS - Approved by AICTE, Affiliated to JNTU, Kakinada, E-mail: srktech@gmail.com
VIJAYA INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Approved by AICTE, Affiliated to JNTU, Kakinada, E-mail: vijayatechfw@gmail.com
The Interested candidates, not Joined any where may approach the Principals with all Original Certificate with Tuition fee. Admissions are made as per APSCHE Guidelines.
Sd/- Secretary

కొనసాగుతున్న రిలే దీక్షలు

గుడివాడలో...

ప్రజాశక్తి-గుడివాడ : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న చంద్రబాబుతో మేము సైతం రిలే నిరాహార దీక్షలు శనివారంతో 18వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన దీక్ష శిబిరాన్ని రావి వెంకటేశ్వరరావు ప్రారంభించగా, గుడ్లవల్లేరు మండల టీడీపీ నేతలు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వాసె మురళీ, నాయకులు జానీషరీఫ్, రామిథేని వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : చంద్రబాబు రాజమండ్రి జైల నుంచి బయటకు వచ్చేవరకు టిడిపి పోరాటం ఆగదని నాయకుల పేర్కొన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయం వద్ద గత కొద్ది రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమం శనివారం కొనసాగింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు రోజంతా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మండలంలోని గరికపర్రు గ్రామంలో టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన నిరాహార దీక్ష కార్యక్రమానికి పామర్రు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా విచ్చేసి దీక్షలో కూర్చున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ దీక్షలో కూర్చునే నినాదాలు చేశారు. అలాగే చాగంటిపాడు లో చంద్రబాబు మద్దతుగా టిడిపి నాయకులు మట్ట అమత బాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతోనే మేము అని సంఘీభావం తెలియజేస్తూ రావివారిపాలెం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కొవ్వొత్తులతో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పిడికిటి సుభాషిని, రావి సౌమ్య, పరుచూరి శ్రీదేవి, దేవినేని రాజ్యలక్ష్మి ,రావి శ్రీలక్ష్మి ,గవిని సత్యవాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల** : ఘంటసాల మండల పరిధిలోని కొడాలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు మోత మోగిద్దాం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు నేతత్వంలో టిడిపి శ్రేణులు విజిల్స్ ఊది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలు టిడిపి నేతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి** : వెంట్రప్రగడ గ్రామంలో శనివారం రాత్రి 7 గంటల నుండి ఏడు గంటల ఐదు నిమిషాల వరకు టిడిపి నాయకులు మహిళ నాయకులు ఆధ్వర్యంలో విజిల్స్ ప్లేట్లు సౌండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కార్యదర్శి గొరిపర్తి రవికుమార్, కూచిపూడి సుబ్బయ్య, కూచిపూడి జ్యోతి బిందు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)** : మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో జగన్ రెడ్డి అధికార పీఠం కదులుతోందని జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7 గంటల నుండి 7.05 వరకు 5 నిమిషాల పాటు వివిధ శబ్దాలతో మచిలీపట్నం బస్టాండ్ వద్ద వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదు ,బచ్చుల బోస్,లంకె నారాయణ ప్రసాద్, హసీమ్ బేగ్, బత్తిన దాస్, రాజులపాటి గంగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్** : బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా హనుమాన్ జంక్షన్ ప్రధాన కూడలిలో టిడిపి నాయకులు ప్రదర్శన చేశారు. శనివారం రాత్రి విజిల్స్ వేస్తూ, ప్లేట్లపై సౌండ్ చేస్తూ తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, నియోజకవర్గ నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, అక్కినేని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. రంగన్నగూడెంలో పళ్లెంపై గరిటతో కొడుతూ అళ్ల గోపాలకష్ణ, సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. 'మల్లవల్లిలో సీనియర్ నాయకుడు యనమదల వెంకయ్యారావు ఆధ్వర్యంలో వడ్డెరబజారులో మోతమోగిద్దాం కార్యక్రమంలో మహిళలు అధికసం ఖ్యలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరులో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక టాక్సీ స్టాండ్ సమీపాన ఈలలు ఊడి మోత మోగించారు. చినఓగిరాలలో మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు ఆధ్వర్యం లో డప్పువాయిద్యాలు, పళ్లాలు కొట్టి మోత మోగించారు.

తోట్లవల్లూరు మండలంలో...

గన్నవరం మండలంలో...

మాట్లాడుతున్న ఎంపిపి చినబాబు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-బంటుమిల్లి : సమస్యలపై అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాలని బంటుమిల్లి మండల ప్రజా పరిషత్ అద్యక్షులు వెలివెల చినబాబు అన్నారు. బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమవేశం అద్యక్షులు వెలివెల చినబాబు అద్యక్షతన శనివారం కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది .పలుశాఖల మండలాధికారులు తమ శాఖల నివేదికను సమావేశంలో తెలియజేశారు. బంటుమిల్లి -1 సెగ్మెంట్ ఎంపిటిసి ఎం డి కమల్ భాష బంటుమిల్లి జగనన్న కాలనీ దుర్భర దుస్తితి గురించి సమవేశంలో ప్రశ్నించారు. అధికారులు జగనన్న లే ఔట్ స్థలానికి మెరక చేయించకుండా లబ్దిదారులను ఇల్లు కట్టుకునేవరకు ఊరుకోలేదని ,తీరా అక్కడ ఇల్లు కట్టిన లబ్ధిదారులు చిన్నపాటి వర్షంవస్తే నీటమునిగి ఆ ఇంటికి వెళ్లే దారిలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారని వివరించారు. లోతట్టు ప్రాంతమైన బంటుమిల్లి జగనన్న కాలని గురించి ఎన్ని సార్లు అధికారుల వద్ద మొరపెట్టుకున్నప్పటికీ సమస్య పరిష్కారానికి దారిచూపలేదన్నారు. అలాగే మండలంలో ఎంపీయుపి స్కూల్లో భోజనం వసతి బాగొలేదని రుచికరమైన భోజనం అందించాలని ఎంపిటిసిలు ,గ్రామసర్పంచ్‌లు కోరారు. ఈ సర్వసభ్య సమవేశంలో జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ ,వైస్ ఎంపిపి ఒడిమె చిన్నారిబాబు, ఎంపిడిఓ జె స్వర్ణభారతి ,తహశీల్ధార్ ఎం సత్యానారయణ , ఎంపిటిసిలు ,సర్పంచులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : సేవా కార్యక్రమాలు అందించడంలో ముందంజలో ఉన్న హనుమాన్ జంక్షన్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు రెండువేల మంది సభ్యులుగా చేరి రికార్డు సష్టించినట్లు మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం మానవత సంస్థ నెలాఖరు సమావేశం మానవత కార్యాలయం లో అధ్యక్షులు కూరెళ్ళ సుబ్బాచారి అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం మానవత సభ్యులు రిటైర్డ్ ఎస్.ఐ, బాణాల నరసింహారావు సత్యవతి మనుమడు డి.వి. నాగ ప్రసాద్ చాముండేశ్వరి ల కుమారుడు గౌతమ్ సాయి మోహిత్ జన్మదినం సందర్భంగా ఏపూరు లోని ఆదిత్య బదిరుల పాటశాల ప్రిన్సిపాల్ ఆకుల వెంకట రమణ కు నిత్యావసర వస్తువులు అందించారు.అలాగే అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా కోశాధికారి వడ్డి రాజేశ్వరరావు, మానవత సెక్రెటరీ కళ్ళేపల్లి నారాయణరావు, ట్రజరర్ పాబోలు గణేష్ బాబు, వేగిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా 11వ వార్షిక వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : వీకేఆర్, వియన్‌బి అండ్ ఏ.జి.కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఐఈటీఈ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీ కమ్యూనికేషన్స్ ఇంజినీర్స్) గుడివాడ చాప్టర్ ఈసీఈ విభాగాధిపతి కె.సంజీవరావు ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్టడీ స్పియర్ ప్రైవేట్ లిమిటెడ్, రాయచోటి సీ.ఈ.ఓ మయాన ఖాలిద్ ఖాన్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాజెక్ట్ ఎక్స్పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టెక్నికల్ క్విజ్, సర్క్యూట్ డిజైనింగ్, పోస్టర్ మరియు పేపర్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య ఐ.ఈ.టీ.ఈ ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ బెంగళూరు వారి నుండి జిల్లాకు చేరుకున్న నూతన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను శనివారం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పరిశీలించారు. ఇటీవల జిల్లాకు 5620 బ్యాలెట్ యూనిట్లు, 4320 కంట్రోల్ యూనిట్లు, 5300 వివి ప్యాట్లు బెంగళూరు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి నుండి నగరంలోని కలెక్టరేట్ ఈవీఎం గోదాముకు(నిల్వ కేంద్రానికి) చేరుకున్నాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఇంజనీర్లు బెంగళూరు నుంచి కలెక్టరేట్కు వచ్చి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించడం జరుగుతున్నది. ఈ ప్రక్రియ సజావుగా జరుగుతున్నదా లేదా అని జిల్లా కలెక్టర్ శనివారం ఈవీఎం గోదామును తనిఖీ చేసి సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఆర్వో పి వెంకటరమణ ఈవీఎంల ప్రత్యేక అధికారి డిపిఓ నాగేశ్వర్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం తహసిల్దార్ సురేష్, డిటి శ్యామ్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

బాపులపాడులో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి బాలశౌరి, ఎంఎల్ఏ వంశీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్, కళ్యాణ మండపం నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. దాదాపు ఒక కోటి 20 లక్షలతో నిర్మించనున్న ఈ భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, గన్నవరం నియోజవర్గ శాసనసభ్యుడు వల్లభనేని వంశీ మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ మండల కేంద్రమైన బాపులపాడు తారకరామా కాలనీలో రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 25 లక్షలు, ఇందిరా నగర్ కాలనీలో కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు గ్రామ సర్పంచ్ సరిపల్లి కమలభాయ్, మండల పరిషత్ అధ్యక్షుడు వై. నగేష్, జిల్లా పరిషత్ సభ్యురాలు కొమరవెల్లి గంగాభవాని, బాపులపాడు మండల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, మండల పార్టీ కన్వీనర్, అవిర్నేని శేషగిరిరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : స్థానిక రజక రామాలయం ఆవరణలో ఎంపీ నిధులు రూ. 15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హలు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌తో కలిసి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శంకుస్థాపన చేశారు. ఏఎంసీ ఛైర్పర్సన్ రామిశెట్టి అంజనీకుమారి, ఎంపీపీలు అనగాని రవి, చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీలు ఎలిజబెత్ రాణి, కాకర్లమూడి సువర్ణరాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని. సర్పంచి నిడమర్తి సౌజన్య పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-గుడివాడ : వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. నిరుద్యోగ యువతులు పెద్ద ఎత్తున జాబ్ మేళాకు హాజరయ్యారు. ఏలూరు కు చెందిన రిమ్మోన్ క్రియేటివ్ సొల్యూషన్స్ కు చెందిన టెక్నికల్ డైరెక్టర్ శాంతి స్వరూప్, మార్కెటింగ్ డైరెక్టర్ బి. వెంకట్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు సుమారు 108 మంది హాజరు కాగా వారిలో 52 మంది ఉద్యోగాలు పొందారు. వీరందరికీ ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోనున్నట్లు రిమ్మోన్ క్రియేటివ్ సొల్యూషన్స్ టెక్నికల్ డైరెక్టర్ శాంతి స్వరూప్ తెలిపారు.

జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

కచేరీలో పాల్గొన్న కళాకారులు

అమృత మురళి గాత్రకచేరి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుబ్రమణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం శ్రీ శివరామకృష్ణ క్షేత్రం(రామకోటి) కళావేదికపై జరిగిన అమృత మురళి (చెన్నై) గాత్ర సంగీత కచేరి సంగీత శ్రోతలకు స్వరరాగ సుధా రసాన్ని పంచుతూ సాగింది. హార్ట్ కేర్ సెంటర్, శ్రీ శివరామకృష్ణ క్షేత్రంల సౌజన్యంతో జరిగిన ఆమె కచేరి ఆద్యంతం ప్రతిభాన్వితంగా సాగింది. దేశ విదేశాలలో సంగీత ప్రాజ్ఞుల, విజ్ఞుల, రసజ్ఞుల, అభినందనలందుకుంటున్న అమృత తన గానాన్ని ప్రారంభించారు. ఈమె గానానికి వయోలిన్‌తో ఆర్.కె.రామ్ కుమార్ (చెన్నై), మృదంగంతో కె.సద్గురు చరణ్, ఘటంతో ఎం.హరిబాబు వారి వారి అనుభవాన్ని, విద్వత్తును, కృషిని చాటుకుంటూ రక్తిగా నిండుగా సహకరించారు. సమితి కార్యదర్శి సివి రావు పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు విచ్చేసి సంగీతం మానసిక వికాసాన్ని కలిగిస్తూ ఒత్తిడిని దూరం చేసే గొప్ప ఔషధమని అంటూ విద్వాంసులను అభినందిస్తూ ప్రసంగించారు. మరొక అతిథిగా ఎప్పటివలెనే సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ శాస్త్రీయ సంగీత పరిరక్షణకు సమితి చేస్తున్న కృషి, సేవలు నిరూపమానమైనవని అంటూ ప్రసంగించారు.

కార్యాలయం ప్రారంభిస్తున్న పోతిన విజయలక్ష్మి, బొమ్ము గోవింద లక్ష్మి

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- భవానీపురం : స్థానిక కబేళా రోడ్డులోని ఎన్.కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ సమీపంలో శనివారం జనసేన 45వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పుట్టినరోజు సందర్భంగా 45వ డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి రాంబాబు ఆధ్వర్యంలో పోతిన మహేష్ సతీమణి పోతిన విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేద మహిళలకు సుమారు 300 మందికి చీరలు పంచిపెట్టారు. మహేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీటు హాటు పంచిపెట్టారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవిందలక్ష్మి మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో పోతినమహేష్ విజయం తథ్యమని అన్నారు.

తేజ డివిఆర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ తేజ డివిఆర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో డాన్సులతో హోరెత్తించారు. అత్యంత ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం గౌరవ సలహాదారుడు షేక్ బాజీ, షరీఫ్ ప్రిన్సిపాల్ ఆదామ్ వలి, డైరెక్టర్ సిరివెన్నెల శ్రీనివాసరావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నేడు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామంలో ఆదివారం అక్టోబర్ ఒకటో తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రావ్లా విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు దారెల్లి నాగేశ్వరరావు మదర్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విగ్రహావిష్కరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకుడు ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నిర్బంధాలకు వెరవక...

అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత క్రూరంగా, కఠినంగా వ్యవహరిస్తుందో... అంగన్వాడీలు కూడా అదే స్థాయిలో పోరాట పటిమను నిరూపించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనం పెంచాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలని, ఇబ్బందిగా తయారయిన ఫేస్ యాప్‌ను తొలగించాలని, నెలలు తరబడి బకాయిపడిన టిఎ, డిఎలను, మెనూ చార్జీలను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు) రాష్ట్ర పిలుపులో భాగంగా సెప్టెంబరు 25న విజయవాడలో చేపట్టిన మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది అంగన్‌వాడీలు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. ప్రభుత్వం, పోలీసుల అంక్షలు, బెదిరింపులను సైతం లెక్క చేయకుండా ఎదురొడ్డి నిలిచి, తమ పోరాట పటిమను నిరూపించారు. కేసులకు సైతం భయపడ లేదు. అంగన్‌వాడీల ధర్నాకు అనుమతి లేదని, ఎవరైనా వస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామని పోలీసులు ఉన్నతాధికారులు చేసిన హెచ్చరికలను సైతం లెక్క చేయకుండా ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచే గాక, రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి వేలాది మంది తరలి రావడంతో ప్రభుత్వం, పోలీసు అధికారులు సైతం గంగవెర్రులెత్తినట్లు...దొరికిన వారిని దొరికినట్లు అంగన్‌వాడీల అరెస్టుల పర్వం సాగింది. నగరంలోని ధర్నా చౌక్, బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్, నగరంలోని ఆయా ముఖ్యకూడళ్లలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరింప చేసి, విశక్షణారహితంగా అంగన్‌వాడీలు, యూనియన్ నేతలపై ఇరుచుకపడి, భీభచం సృష్టించారు. అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ వీరికి మద్దతుగా నిలిచి ఎంజి రోడ్డులో ఆందోళనకు బయలుదేరిన సిపిఎం నాయకులపై నిర్బంధం ప్రయోగించి, ఆ పార్టీ కార్యాలయం సెంటర్‌లోనే భారీ ఎత్తున పోలీసులు మోహరించి, అరెస్టులు చేసి, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సాయంత్రం విడుదల చేయడం గమనార్హం. అలాగే సిఐటియు నాయకులను ఒక రోజు ముందుగానే హౌస్ అరెస్ట్ చేసి, నిర్బంధించారు. ఇలా విజయవాడ

వీక్షణం

సిటీతో పాటు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలోని ఆయా మండలాల్లోని నేతలను పదుల సంఖ్యలో ముందస్తుగానే అరెస్టులు పర్వం సాగించారు. ధర్నా రోజును విజయవాడ సిటీతోపాటు ఆయా మండలాల్లో వందల సంఖ్యలో పోలీస్‌స్టేషన్లలో కుక్కారు. కళ్యాణ మండపాలు, నగరంలోని ఎఆర్ గ్రౌండ్ వేలాది మంది అంగన్‌వాడీలతో కిక్కిరిసిపోయాయి. అంగన్‌వాడీల నినాదాలతో మారుమ్రోగాయి.పోలీసులు, అంగన్‌వాడీల మధ్య చోటు చేసుకున్న తోపులాటల మధ్య పలువురు అంగన్‌వాడీలు స్పృహ తప్పి పడిపోయిన పరిస్థితి ఉంది. అంతేగాక ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, ఈ ఆందోళనకు ఎటువంటి సంబంధం లేని మధ్యాహ్నం భోజనం పథకం యూనియన్ సభ్యులను గత నెల 24 ఉదయం 12 గంటల సమయంలో అరెస్ట్ చేసి, 25 రాత్రి 7.30 గంటల సమయంలో విడుదల చేశారు. పోలీసు నిబంధనలకు విరుద్ధంగా ఆయా పోలీస్‌స్టేషన్లలో ఈ నలుగురిని ఉంచి, రాత్రి సమయంలో నిద్రించడానికి కూడా అవకాశం లేకుండా నగరంలోని దిశా పోలీస్‌స్టేషన్‌లో వీరిని కుర్చీకే పరితం చేశారు. గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్, ఆ తరువాత రాత్రికి దిశా పోలీస్‌స్టేషన్‌కు తరలించి, దుమ్ము, ధూళితో ఉన్న గదిలో ఉంచి, ఈ నలుగురిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. నోటీసులు కూడా ఇవ్వకుండానే అంగన్‌వాడీ యూనియన్ నేతలను ఒకటి, రెండు రోజుల ముందు నుంచే అరెస్టులు చేసి, గృహ నిర్బంధం చేశారు. బీసెంట్ రోడ్డులో షాపులకు వెళ్లే వారిని సైతం ఆపేసి, వారిని సైతం అదుపులోకి తీసుకొని స్టేషన్లకు పంపించడం గమనార్హం. అంతేగాక ఎంబివికెలో బ్యూటిఫికేషన్ కోర్స్ నేర్చుకోవడానికి వచ్చే మహిళలను సైతం పోలీసులు అరెస్టులకు పూనుకోవడం జరిగింది. ఆటోలు, బస్సుల్లో ప్రయాణించే మహిళలను విచారిస్తూ అనుమానం వచ్చిందే తడవుగా ఆపేసి పోలీస్టేషన్లకు తరలించారు. అంగన్‌వాడీలు ఏదో టెర్రరిస్టులుగా/ ఉగ్రవాదులయినట్లు విశక్షణ లేకుండా కనపడిన వారిని కనపడినట్లు అరెస్టులు పర్వం సాగించారు. మండలానికి 100 నుంచి 150 మందిని, అలాగే విజయవాడ సిటీలో మూడు వేల మందికి పైగా అంగన్‌వాడీలను అరెస్టులు చేసి, పోలీస్‌స్టేషన్లలో కుక్కారు. కనీసంగా సమయానికి మంచినీరు, భోజన సదుపాయం కూడా లేక ఉదయం నుంచి సాయంత్రం వరకు అల్లాడిపోయారు. అంగన్‌వాడీల వద్ద సెల్‌ఫోన్ కూడా లేకుండా చేశారు. అంగన్‌వాడీల వద్ద సెల్‌ఫోన్ చూస్తే... వాటిని లాక్కొని వాహనాల కింద విసిరి వేసి, వారి కసిని తీర్చుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన వారిపై బైండవర్ కేసు సైతం నమోదు చేయడం గమనార్హం. అనేక హెచ్చరికలు, నిర్బంధాలు, అరెస్టులు, కేసులు, ఇబ్బందులు తదితర రూపాల్లో హింసించినా వెరవక, బెదరకుండా అంగన్‌వాడీలు తమ పోరాట పటిమను నిరూపించారు. ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడేది లేదని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామని అంగన్‌వాడీలు హెచ్చరించడం గమనార్హం.

- రాజు

వాటర్ ఫిష్ టన్నెల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ విష్ణు (ఇన్‌సెట్‌లో) ఆకట్టుకునేలా ఎగ్జిబిషన్ దృశ్యాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నగర వాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన అండర్ వాటర్ ఫిష్ టన్నెల్ ఎగ్జిబిషన్‌ను సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు లాంఛనంగా ప్రారంభించారు. ఇప్పటి వరకు దుబాయ్, మలేషియా, సింగపూర్ ప్రాంతాలకే పరిమితమైన అండర్ వాటర్ టన్నెల్ ఫిష్ ఎగ్జిబిషన్‌ను ఇప్పుడు విజయవాడ నగరం నడిబొడ్డున సందర్శకుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. చుట్టుగుంట శాతవాహన కాలేజీ గ్రౌండ్స్‌లో అండర్ వాటర్ టన్నెల్ ఫిష్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు విచ్చేసి ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు, ఆహ్లాదానికి అందరూ దూరం అవుతున్న వేళ విజయవాడ నగరంలో కొత్త ప్రపంచం ఆవిష్కృతమైందన్నారు. అండర్ టన్నెల్ వాటర్‌లో రకరకాల చేపలు వున్నాయని ఈ చేపలు కనువిందు చేస్తున్నాయని చిన్నా పెద్దా తేడా లేకుండా అందరిని ఈ ఎగ్జిబిషన్ అలరిస్తుందని చెప్పారు. జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. నగర వాసులు తప్పక ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత, అడపా ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి కార్యదర్శి ఏడుకొండలు

ప్రజాగ్రహంతో జగన్ ఓటమి తథ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజాగ్రహంతో రానున్న ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోవడం ఖాయమని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం పశ్చిమ తెలుగుదేశం కార్యాలయం (బుద్దా వెంకన్న కార్యాలయం)లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల్లో ప్రచారం చేస్తూ చైతన్య పరుస్తున్న చంద్రబాబు, లోకేష్‌లను అక్రమ కేసులతో వేధిస్తున్నారని విమర్శించారు.

శ్రీ వాహినిలో జాతీయ విద్యా విధానంపై సదస్సు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని కళాశాలలో ప్రస్తుత జాతీయ వి ద్యావిధానం 2020 పై శనివారం యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్, ప్రస్తుత డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ మెరుగు గోపీ చంద్ కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వివరించారు. ప్రస్తుత జాతీయ విద్యా విధా నంలో అనేక మార్పులు జరిగాయని తెలియజేస్తూ 21వ శతాబ్దంలో విద్య అనేక అంశాలతో ముడిపడే ఉందని, అటువంటి విద్యలో మార్పులు ఆవశ్యకత ఎంతో ఉందని, ప్రస్తుత విద్యా విధానం మానవతా విలువలతో కూడినద న్నారు. వ్యక్తి యొక్క మూర్తిమ త్వాన్ని మార్చే విధంగా మార్పులు చేయడం జరిగిందని తెలిపారు. విదేశీ విద్యతో పోటీపడే విధంగా మన జాతీయ విద్యా విధానం(ఎన్ ఈపి-2020) అత్యున్నత విలువలతో కూడుకొని ఉందన్నారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలి

మాట్లాడుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగాధిపతి కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కంప్యూటర్ రంగ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. కిరణ్‌కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కృష్ణా విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో 'కంప్యూటర్స్ రంగంలో చోటు చేసుకున్న ప్రగతి' అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఆర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్స్ రంగంలో డిగ్రీలు పొందినంత మాత్రాన ఉపాధి అవకాశాలు దరిచేరవన్నారు. ఆయా రంగాల్లో పట్టు సాధించి తమలోని ప్రతిభకు పదును పెడితే అద్భుతమైన అవకాశాలు ఎదురవుతాయని వివరించారు. ప్రపంచ వ్యాపితంగా కంప్యూటర్ రంగంలో విప్లవాత్మకమైన అభ్యున్నతి కొనసాగుతుందన్నారు. యావత్ ప్రపంచ అభ్యున్నతి కంప్యూటర్ రంగ గమనంపై ముందుకు సాగుతుందన్నారు. ఆ క్రమంలో విద్యార్థులు మారుతున్న పరిస్థితులు, ఆవిష్కరణలపై అవగాహన పెంచుకొని అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.